అందం కాదు
ఆత్మ సౌందర్యం
ముఖ్యమని
అతడికామె
బుద్ధిచెప్పిన
వైనం?

# ఫోన్‌లో అమ్మాయి





ఫోన్ రింగవుతుంటే హడావిడిగా బెడ్‌మీద నుంచి లేచి రిసీవర్ ఎత్తి ''హలో'' అన్నాడు శ్రీకాంత్. అటువైపునుంచి తియ్యగా 'శ్రీ' అంటూ వినిపించింది. ఆ పిలుపులోని దగ్గరితనాన్ని చూసి ఖంగుతున్నాడు శ్రీకాంత్. అందులోనూ అది ఓ ఆడపిల్ల కంఠం కావడంతో మరింత ఆశ్చర్యపోయాడు. అంతలోనే తేరుకుని చిన్న గొంతుతో ''ఎవరు మాట్లాడేది'' అన్నాడు.

''ఓ అమ్మాయిని'' మరింత చిలిపిగా అటువైపునుంచి సమాధానమిచ్చింది.

''అది తెలుస్తూనే వుంది. ఫోన్ ఎందుకు చేశారా అని!'' అయోమయంనుంచి తేరుకునే ప్రయత్నం చేస్తూ అన్నాడు శ్రీకాంత్. ఆ మాటలు విని అటువైపునుంచి నవ్వు కంఠంతో ''మీతో సరసమాడదామని మనసుపుట్టి ఫోన్ చేశాను'' అందా అమ్మాయి.

అంతే! శ్రీకాంత్ మరింత అదిరిపడి వాల్‌క్లాక్‌వైపు చూశాడు. అది రాత్రి పది గంటల సమయాన్ని సూచిస్తుంది. రాత్రి పదింటికి ఫోన్ చేసి మీతో సరసమాడాలని వుంది అంటున్న ఆ అమ్మాయి ఎవరో తెలుసుకోవడానికి శతవిధాలా ప్రయత్నించాడు శ్రీకాంత్. అయినా ప్రయత్నించడానికి రాత్రిళ్ళు ఫోన్‌చేసి అల్లరిచేసేటంత చనువు, చొరవ వున్న అమ్మాయిలు తనకెవరున్నారని! ఈ లోపు అటువైపునుంచి మరలా మాటలు వినిపించాయి.

''మీ మీద ఎంత మనసు లేకపోతే రాత్రి పదింటికి ఫోన్ చేస్తాను చెప్పండి. ప్లీజ్... ఏవైనా తియ్యటి కబుర్లు చె



"పిచ్చాసుపత్రిమంచా" కసిగా అన్నాడు శ్రీకాంత్.

"కాదు బెడ్‌రూమ్‌నుంచి" అతను చెప్పడం పూర్తిచేయకముందే ఆ అమ్మాయి అంది. ఆ వెనకే కిలకిలమంటూ కోయిల కూసినట్టు నవ్వింది.

ఈసారి మరింత బెదిరిపోయాడు

శ్రీకాంత్. చూడబోతే ఆ అమ్మాయి ఎవరో మహా విలిపి. మరింత తెలివిగలదిలా వుంది. ఆ అమ్మాయి విలిపితనంతో, మేధావితనంతో తనకనవసరం. ఆ ఆలోచన రాగానే అన్నాడు శ్రీకాంత్.

"ముక్కు మొహం తెలియని అబ్బాయికి రాత్రిపూట ఫోన్‌చేసి బెడ్‌రూమ్‌నుంచి అంటున్న మిమ్మల్ని ఆ వైపుకేసు అనుకోవ చ్చా"

"ఏ వైపు కేసు"

"ఆ వైపు" అనే పదాన్ని వత్తిపలుకు తూ అన్నాడు.

"ఏ వైపు అంటుంటే..." మరింత కవ్విస్తూ అందా అమ్మాయి.

"ఆ... ఆ ... వైపు" మనిషి ఒకవైపుకు వరిగిపోతూ అన్నాడు శ్రీకాంత్.

"ఏవైపు అంటుంటే... సిగ్గు నవులు తూ ఆ వైపు... ఆ వైపు అంటున్న మీకు నిజంగా ఆ వైపు అమ్మాయిల గురించి ఏం తెలుసండీ. అయినా మీ ముక్కు మొహం తెలియదని ఎవరన్నారు మీ ముక్కు పొడుగ్గా వుంటుంది. ఇక మీ మొహం ఆడపిల్లైతే కొరుక్కుతినేటంత అందంగా వుంటుంది. అఫ్‌కోర్స్... మగాళ్లయినంత మాత్రాన కొరుక్కు తినకూడదని రూలేం లేదుకాబ ట్టి మీ మొహాన్ని కసితీరా కొరికి గాట్లుపెట్టి వికృతంగా తయారుచేయాలన్నంత అందం గా, అంతకు మించి అద్భుతంగా... అంతకు మించి అద్వితీయంగా వుంటుంది. ఇక మీ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే... మిమ్మల్ని చూసిన మరుక్షణంనుంచి గాలికూ డా మీ జ్ఞాపకమై శరీరాన్ని తాకడం మొదలుపెట్టింది నిజంగా...

మొన్న రాత్రి బెడ్‌రూమ్‌లో నిద్రపట్టక మీ గురించి ఆలోచిస్తూ అలా అలా ఆరుబయట వెన్నెల్లోకొచ్చి ఆకాశంవైపు చూశాను. ఆకాశం మధ్యలో చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. చంద్రుని మధ్యలో మీరు కనిపించారు. చంద్రుడికన్నా మచ్చ వుందిగా ని, మీకెక్కడుందండీ మచ్చ. అందుకే మచ్చలేని మీరు నా మనసులో తిష్టవేశారు. అప్పట్నుంచి నా మనసు నా మాట విననంటుంది. తనువేమో మీ స్పర్శకోసం తహతహలాడుతోంది.

ఇప్పుడు చెప్పండి. నన్ను ప్రేమించడం మీకిష్టమేనా? రేపు ఇదే సమయానికి ఫోన్ చేస్తాను. మీరు నన్ను ఇష్టపడుతున్నారో లేదో తెలియపర్చండి. గుడ్‌బై! ఆ... ఆగం డాగండి. ఫోన్ పెట్టబోయేముందు ఓ చిన్నకోరిక.

ముద్దు ఫోన్‌లో ముద్దుపెడదామనుకు న్నాను. కానీ ఫోన్‌లో ముద్దుపెడితే అది ఒక్క మీ చెవినే స్పృశించినట్టవుతుంది. అలా కాకుండా మీ శరీరం మొత్తాన్ని ఒకేసారి ముద్దులతో ముంచెత్తాలంటే ఏం చేయాలని ఆలోచించి ఆలోచించి గాలిలో ముద్దు పెడుతున్నాను. ఆ గాలి అలలు అలలుగా సాగి మీ శరీరం మొత్తాన్ని ఒకేసారి స్పృశిస్తుంది.

"ప్చ్!"

ఆ తర్వాత అటువైపు రిసీవర్ పెట్టేసిన వప్పుడు. శ్రీకాంత్‌కూడా రిసీవర్ పెట్టేసి ఆలోచనలో పడ్డాడు.

"ఎవరీ ఫోన్‌లో అమ్మాయి?"

○ ● ○

మరుసటి రోజు రాత్రి సమయం తొమ్మిది దాటింది. శ్రీకాంత్ అయితే ఏ సమయంలో ఫోన్ మ్రోగుతుందా అని టెన్షన్‌తో ఫోన్ దగ్గరే కుర్చీ వేసుకుని కూర్చున్నాడు. నిజానికి అతను నిన్నటినుంచి ఆ ఫోన్‌లో అమ్మాయి గురించే ఆలోచిస్తూ వుండిపోయాడు.

అతనలా ఆలోచనల్లో వుండగానే టైము పది దాటింది. ఉహూ! అతను ఎదురుచూస్తున్నట్టుగా ఆ అమ్మాయి దగ్గర్నుంచి ఫోన్ రాలేదు. మరుసటిరోజు రాత్రి వచ్చింది.

అతను చప్పున కుర్చీలోంచి లేచి వెళ్ళి రిసీవర్ చెవి దగ్గర పెట్టుకున్నాడో లేదో అటువైపునుంచి మృదుమధురంగా "శ్రీ" అంటూ వినిపించింది.

శ్రీకాంత్ మాట్లాడలేదు. మరలా అమ్మాయే అంది.

"నిన్న ఫోన్ చేస్తానని చెప్పి చేయలేదని కోపమా? ప్రేమికులకు సగానికి పైగా జీవితం ఒకరికోసం మరొకరు ఎదురుచూడడంతోనే గడిచిపోతుందట! ఆ రచయిత ఎవరోగానీ, ఎంత నగ్నసత్యం గురించి చెప్పాడో ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించు.

నిన్న రాత్రంతా నువ్వు నాదగ్గర్నుంచి ఫోన్ రాలేదేమిటా అని ఆలోచించి వుంటావు. నువ్వు అలా నా ఫోన్‌గురించి ఎదురుచూస్తుంటావని నిన్నంతా నీ గురించి నే ఆలోచించాను. రైట్ :

ఇదేమిటి? నిన్న మీరు అని గౌరవంగా సంబోధించిన అమ్మాయి ఈ రోజు నువ్వు అని సంబోధిస్తుందేమిటా అని ఆశ్చర్యపోతున్నారా... ముందు ముందు మన పెళ్ళి అయిన తర్వాత కరెక్ట్ టయానికి రాకపోతే ఒరేయ్ అని తిడతానుకూడా. అఫ్‌కోర్స్... అలా మిమ్మల్ని తిడుతున్నప్పుడు అక్కడ

## వాహనం

"యముని వాహనం దున్నపోతుగా... మరి యమభటుల వాహనాలు ఏమై వుంటాయి" సురేష్ అడిగాడు రమేష్‌ని.

"ఏముందీ... బస్సులు, రైళ్లు" ఠక్కున చెప్పాడు రమేష్.

— కవితావర్ష (గుంటూరు)



ఎవరూ వుండరులెండి!!"

ఆ తర్వాత ఒక్క నిమిషం చెప్పడం ఆపి ఆ తర్వాత ఏదో ట్రాన్స్‌లో వున్నట్టు మరలా చెప్పడం మొదలుపెట్టింది ఫోన్‌లో అమ్మాయి. నీ దేహంకోసం నా దేహం తపించడమే ప్రేమ అయితే ఆ ప్రేమ నాకొద్దు. ప్రేమంటే... నువ్వు లేకపోయినా నీ జ్ఞాపకాలతో బ్రతగ్గలగడం. ఇప్పుడు చెప్పండి. నేను లేకపోయినా నా జ్ఞాపకాలతో మీరు బ్రతుకుతారా? లేకపోతే దూరమైంది ఎలాగూ దూరమైంది. దీనికోసం నేనెందుకు ఒంటరిగా బ్రతకాలి. నాకింకా బోలెడు అనుభవించాల్సిన వయసుంది అని మళ్లీ పెళ్లిచేసుకుంటారా?

"అవన్నీ ఇప్పుడెందుకు" అసంకల్పితంగా అన్నాడు శ్రీకాంత్.

"ఈ సమయంలో ప్రేమికులు జననమరణాలగురించి చర్చించుకోవడం అంత బుద్ధి తక్కువ పని మరొకటి లేదంటావా... అయితే ఓకే! మరో విషయం గురించి మాట్లాడుకుందాం!

నాలుగురోజుల క్రితం నీ గురించి సారీ! ప్రేమెక్కువైనప్పుడు ఏకవచనం ఉపయోగిస్తే అందం వుంటుంది తప్ప, కాబోయే భర్తను ప్రతిసారి ఏకవచనంతో పిలవడం తెలుగింటి ఆడపడుచుగా నాకంత శ్రేయస్కరం కాదనుకుంటాను"

చెప్పి నిస్తాగా నవ్వి మరలా చెప్పసాగింది.

"నాలుగు రోజుల క్రితం మీ గురించి నేనో విషయం తెలుసుకున్నాను"

"ఏం తెలుసుకున్నావు?" ఆసక్తిగా అడిగాడు శ్రీకాంత్.

"మీకు కోపం ఎక్కువటకదా! మా డాడీ. మన పెళ్లి అయిన తర్వాత నేనెప్పుడైనా మీ కాళ్లకు నమస్కరించడంలోకాని, బాత్‌రూమ్‌లో ఉన్న మీకు టవల్ అందించడంలోకాని ఏదైనా చిన్న పొరపాటు చేస్తే నామీద మీకెంత కోపం వచ్చినాసరే! చలిరాత్రి దుప్పటిమాత్రం మీరొక్కరే కప్పుకోకూడదు. అలా చేస్తే నా ప్రాణాలు పోవచ్చు. చలికి తట్టుకోలేకకాదు. మీ ఎడబాటును భరించలేక!

బాప్‌రే! మళ్లీ జననమరణాలదగ్గరికే వచ్చానా? ఏమిటో ఈరోజు మూడ్ బాగులేదు. ఇక వుంటాను... ప్చ్!"

"అదేమిటి ఫోన్‌లో ముద్దు పెట్టావు!"

"అవును. నిన్న గాలిలో ముద్దు ఇచ్చి మంచంమీద వాలాను. ఆ తర్వాత ఆలోచిస్తే అర్థమయింది. గాలిలో ముద్దు ఇచ్చి నేనెంత పొరపాటు చేశానో... అది మీ ఒక్క శరీరాన్నే స్పృశిస్తుందనుకున్నాను. కాని, ఆ గాలిని పీల్చే ఆరున్నరకోట్ల ఆంధ్రులు, ఎనభై కోట్ల భారతీయులు బ్రతుకుతున్నారని ఊహించలేకపోయాను"

ఆ మాటలు విని శ్రీకాంత్ పెద్దగా నవ్వడం మొదలుపెట్టాడు. బహుశా! అతని జీవితం మొత్తంమీద అంత పెద్దగా అతనెప్పుడూ నవ్వి వుండకపోవచ్చు.

○ ● ○

ఆ తర్వాత దాదాపు వారానికోసారి ఆ ఫోన్‌లో అమ్మాయి దగ్గర్నుంచి ఫోన్ వచ్చేది.

దగ్గర్నుంచి శరత్ 'శ్రీకాంత్'వరకు. కపిల్ దేవ్ దగ్గర్నుంచి మోనికాసెలెస్ వరకు ఆ అమ్మాయి మాట్లాడని టాపిక్ అంటూ లేదు.

ఇప్పుడు శ్రీకాంత్ ఆలోచనలన్నీ ఆ ఫోన్‌లో అమ్మాయిమీదే! అతనెంతగా ఆ అమ్మాయి ప్రేమలో తలమునకలయ్యాడంటే... ఆ అమ్మాయితో జీవితం పంచుకోకపోతే తనకిక జీవితమే లేదనే స్థితికొచ్చాడు.

వారం రోజుల తర్వాత మళ్లీ ఆ అమ్మాయి దగ్గర్నుంచి ఫోన్ వచ్చింది. రిసీవర్ ఎత్తడంతోనే ముందుగా శ్రీకాంత్ అన్నాడు.

"చూడు నేనర్జంటుగా నిన్ను కలవాలనుకుంటున్నాను. ఇక ఈ ఫోన్ వ్యవహారం కట్టిపడేసి మనం ఎప్పుడు ఎక్కడ కలుసుకోవాలో చెప్పు"

"ఓకే! రేపు ఆదివారం సాయంత్రం ఆరింటికి మనం ఇందిరాపార్కులో కలుసుకుందాం. సరేనా"

"పార్కులో నాకు ఫోన్‌చేసిన అమ్మాయివి నువ్వే అని నిన్ను గుర్తుపట్టేదెలా"


"రోజాకలర్ చుడీదార్ డ్రెస్‌తో తలలో గులాబిపువ్వు పెట్టుకుని వస్తాను. అప్పుడు కూడా గుర్తుపట్టలేవా"

"రేపు ఆదివారం సాయంత్రం ఆరింటికి. మాటతప్పవుగా"

"ఉహూ" విజాయితీగా అందా ఫోన్‌లో అమ్మాయి.

○ ● ○

మోటార్ బైక్ స్టాండ్‌వేసి ఇందిరాపార్కులోకి నడిచాడు శ్రీకాంత్. అతని కళ్లు ఆతృతగా పార్క్ మొత్తం కలియతిరిగాయి. ఉహూ! రోజా కలర్ చుడిదార్ డ్రెస్ అమ్మాయి ఎవరు అతనికి కనిపించలేదు. అతను అటు ఇటు పిచ్చివాడిలా... ఆ అమ్మాయి కనిపించకపోతే తనకిక జీవితమే లేదన్నట్టుగా కళ్ళు చిట్లించి చూశాడు.



సరిగ్గా అప్పుడే వెనుకనుంచి 'శ్రీ' అంటూ వినిపించగానే అతను హతాశుడై ఆ వెనకే ఆనందభరితుడై చప్పున వెనక్కి తిరిగాడు.

ఎదురుగా రోజా కలర్ చుడీదార్ డ్రెస్‌తో, తలలో గులాబీతో వున్న అమ్మాయి కనిపించగానే అతని మనసు చలిలో చెలికత్తె మెడవంపులో మొహం దాచుకున్న అనుభూతికి లోనైంది.

సరిగ్గా అప్పుడే ఆ అమ్మాయిని ఎక్కడో చూసినట్టు గుర్తుకొచ్చి అతను మరింత ఆలోచనల్లో పడ్డాడు. ఎక్కడో చూసిన గుర్తు. ఎక్కడా... ఎక్కడా...

సడెన్‌గా అతనికి ఆరు నెలల క్రితం జరిగిన ఓ సంఘటన కళ్లముందుమెదిలింది.

ఆరు నెలల క్రితం శ్రీకాంత్ పెళ్లిచూపులకెళ్లింది ఆ అతను హతాశుడై ఆ వెనకే ఆనందభరితుడై చప్పున వెనక్కి తిరిగాడుఫోన్‌లో అమ్మాయిని చూడడానికే!

అప్పుడు అమ్మాయి ఛామనఛాయ అని, కట్నంకూడా ఎక్కువ ఇవ్వలేరని తల్లిదండ్రులు చెప్పడంతో ఆ సంబంధం క్యాన్సిల్ అయింది.

ఆ విషయం గుర్తుకురాగానే అతని మనసంతా చేదు తిన్నట్టయింది. ఆవిడ ఆలోచనలనుంచి తేరుకుని "నువ్వా... ఓ సారీ! మీరా" అన్నారు.

ఆ అమ్మాయి చిన్నగా నవ్వి అవునన్నట్లుగా తలవూపింది. ఆ తర్వాత చెప్పడం మొదలుపెట్టింది.

"నన్ను చూడడంకోసం మీరు పెళ్లిచూపులకొచ్చారు. ఆ తర్వాత నేను నచ్చలేదని తెలియజేశారు. అందరూ అందంగా పుట్టరు కదా! అందం లేనంత మాత్రాన వాళ్ల పెళ్లికి పనికిరారా... పెళ్లి చేసుకుని కలిసి జీవించడానికి అందం ముఖ్యంకాదు. అభిరుచులు కలవడం — ఒకరి మీద మరొకరు ప్రేమను కలిగివుండడం ముఖ్యం అని నిరూపించాలనుకున్నాను. అందుకే మీ ఫోన్ నెంబర్ సంపాదించి మీకు ఫోన్ చేయడం మొదలుపెట్టాను. చిత్రమైన విషయమేమిటంటే పెళ్లి చూపుల్లో నేను నచ్చలేదని చెప్పిన మీరు ఫోన్‌లో నా రూపం ఎలా వున్నాసరే నేనులేనిదే జీవించలేనని చెప్పడం.

మీరొక్కరేకాదు శ్రీకాంత్‌గారూ!

◇ ◆ ◇